జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శనివారం | 11 | జులై | 2026 ◆ పేజీలు : 4



## రైతు ఆశీర్వాద సభ విజయవంతం

- రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరు
- కిక్కిరిసిన జగన్నాథ పురం రహదారులు
- కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపిన ఆశీర్వాద సభ.
- పెద్ద ఎత్తున హాజరైన మహిళలు రైతులు యువత

**చింతకాని జులై 10 ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాధపురం లో జరిగిన రైతు ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత నెల 30న జరగాల్సిన ఈ సభ వాతావరణ పరిస్థితుల వల్ల వాయిదా పడింది. రైతులకు పెట్టుబడి భరోసా కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశానికి వరుణదేవుడు మద్దతు పలుకుతున్నట్లుగా విస్తారంగా

మిగతా 2 లో...





## పాలమూరు నాకు ప్రాణమైతే...
# ఖమ్మం గుండెకాయ...



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకిటి శ్రీహరి,ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలుకార్పొరేషన్ చైర్మన్లు. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ–పట్టాదార్ పాస్ బుక్స్ జారీ చేయనున్న సీఎం.ఖమ్మం “రైతు ఆశీర్వాద సభ”లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా పాలమూరు నాకు ప్రాణమైతే ఖమ్మం జిల్లా గుండెకాయ లాంటిది.2023 జూలై లో పొంగులేటి చేరిక సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఉప్పెనలా వచ్చి బీఆరెస్ ను బొంద పెట్టారు.సరిగ్గా ఇప్పుడు అదే జూలై లో బీఆరెస్ ను మళ్లీ మొలకెత్తనివ్వమని

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

చింతకాని సభకు వేలాదిగా తరలి వచ్చిన మీకు అభినందనలు 2023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించి... పాపాల భైరవున్ని ఫామ్ హౌస్ లోనే బందీ చేశారు.జరగబోయే కురుక్షేత్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు. వచ్చే సాధారణ ఎన్నికలు

మిగతా 2 లో...

## రైతు సంక్షేమమే
# ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడతాం.

**చింతకాని జులై 10 ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గం, చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో

మిగతా 2 లో...



## రెండేళ్లలో ప్రతి రైతుకూ
# మ్యాప్ తో కూడిన ‘భూదార్ ’!

- ‘భూభారతి’తో సరికొత్త భూ విప్లవం.. చింతకాని సభలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- ముల్గుమాడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ
- రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ.. త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు.. ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్



2 లో...

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..



(మొదటి పేజీ తరువాయి...)

పాటు, నూతన ఈ–పట్టాదార్ పాస్ బుక్ లను పంపిణీ చేశారు.నంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, వ్యవసాయాభివృద్ధి, పారదర్శక పాలనతో తెలంగాణను ప్రపంచంతో పోటీపడే రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, వ్యవసాయాభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారతతో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, గత రెండున్నరేళ్లలోనే వ్యవసాయ రంగానికి రూ.1,67,877 కోట్లు వెచ్చించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిధులు నెలల తరబడి ఆలస్యంగా అందేవని, కానీ ప్రజా ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి మాట నిలబెట్టుకుందని వివరించారు.రైతు భరోసాతో పాటు రైతు రుణమాఫీ, పంటల కొనుగోలు, పంట నష్టపరిహారం, రైతులకు ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రైతును రాజుగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళలను మహాలక్ష్ములుగా గౌరవిస్తూ స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజ్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు సాగునీరు అందిస్తున్నాయని గుర్తుచేస్తూ, ప్రజాధనాన్ని కాపాడుతూ సుస్థిర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధితో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు పునరుద్ఘాటించారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి...)

వర్షాలు కురిసాయి. దీంతో రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి రైతు భరోసాని ఆపకుండా రాష్ట్రప్రభుత్వం వెంటనే వేసింది. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నున్న అన్నదాతలు హర్షాతిరేకల్లో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం నాడు మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం జగన్నాధపురం గ్రామం లో ఈ రైతు ఆశీర్వాద సభను నిర్వహించింది. ఈ సభకు రైతులు మహిళలు యువత పెద్ద ఎత్తున హాజరై ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతుని సంఘీభావాన్ని ఏకకాలంలో ప్రకటించారు. వర్షాలు పడి రైతు ఆశీర్వాద సభ భగ్నమవుతుందనే ప్రతిపక్షాల ఆశలను అడి ఆశలు చేస్తూ సభ అత్యంత విజయవంతంగా ముగిసింది.రైతు ఆశీర్వాద సభ నేపథ్యంలో చింతకాని మండలం జగన్నాధపురం కు వెళ్లే రహదారులన్నీ బస్సులు, ఇతర వ్యక్తిగత వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దీంతో వేలమంది ప్రజలు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి కిలోమీటర్ల చొప్పున కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకోవడం విశేషం. వందల సంఖ్యలో బస్సులు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి ముందుకు వెళ్లలేక ఎక్కడికక్కడ ఆగిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. హెలికాప్టర్ ద్వారా సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు అక్కడి నుంచి సభా ప్రాంగణం వరకు కాలినడకన నడుచుకుంటూ వచ్చారు. మార్గమధ్యంలో భారీ కేడ్లకు ఆనుకొని జేజేలు కొడుతున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఇరువురు ముందుకు వెళ్లడం విశేషం. మొత్తంగా చూస్తే జగన్నాథపురం రైతు ఆశీర్వాద సభ ప్రజా ప్రభుత్వానికి ప్రజల జేజేలను.. రైతుల ఆశీర్వాదాన్ని పెద్ద ఎత్తున అందించింది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

## పాలమూరు నాకు ప్రాణమైతే...

# ఖమ్మం గుండెకాయ...









(మొదటి పేజీ తరువాయి...)

2028 డిసెంబరులో జరగవు 2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి.తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26కు పెరుగుతాయి.119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి.36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా 182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.భద్రాచలం రాములవారి మీద ఆనా ఇది ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల మాట రాస్కో చంద్ర శేఖర్ రావు నీ దొంగ సర్వేలు చేసే దొంగ ఏజెన్సీలు గుర్తు పెట్టుకోండి.ఈ మాట కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తాం. ప్రతీ సందర్భంలో ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకుంటోంది. ఒకరిపై ఒకరికి నమ్మకం లేదు. ఒకే ఇంట్లో రెండు గుంపులు ఒకరిపై ఒకరు పోటీగా ఒకాయన కన్నెపల్లికి పోయి పంపులు ఆన్ చేయాలంటాడు.ఒకసారి మేడిగడ్డ కుంగితేనే ఇంత నష్టం జరిగింది.మళ్లీ నీళ్లు నింపితే భద్రాచలం రాముడు మునుగుతాడు. ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోయాయి దుర్మార్గుడా నీ దుష్ట రాజకీయాల కోసం మేడిగడ్డ నింపాలా అని అడిగితే సమాధానం లేదు.రేవంత్ రెడ్డి సర్వేలో కాంగ్రెస్ ఓడిపోతుందని దుష్ప్రచారానికి దిగారు.ఎన్నికలు ఎప్పుడో తెలియకుండా,రిజర్వేషన్లు ఎలా మారుతాయో తెలియకుండా ఎవరైనా సర్వేలు చేస్తారా గెలుపు ఓటములు నిర్ణయిస్తారా.జూబ్లీహిల్స్ లో ఇలాగే చెబితే జనం బీఆరెస్ ను బండకేసి కొట్టారు.బ్యాడు మేళం బ్యాచ్ లా బీఆరెస్ సర్వేల బ్యాచ్ తయారైంది.బీజేపీ లోకి వెళ్ళనని హరీష్ రావును కెసీఆర్ పై ఒట్టేసి చెప్పమను.నువ్వు ఎక్కడుంటావో తెలియదు.మీ బావ ఎటు పోతాడో తెలియదు.బీఆరెస్ ను బీజేపీ లో విలీనం చేస్తారని నీ సొంత చెల్లెలే చెబుతోంది.ఆంధ్ర కాంట్రాక్టర్లు బీఆరెస్ కి వందల కోట్లు ఇచ్చారని నీ సొంత చెల్లే చెప్పింది.బీఆరెస్ అమలు చేసిన షాది ముబారక్, రైతు బందు పథకాలను మేం కొనసాగించడం లేదా ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు,సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం. రైతు భరోసా 12 వేలకు పెంచాం, రైతు రుణ మాఫీ చేసి రుణవిముక్తులను చేశాం.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ నుంచి 26 పార్లమెంట్ స్థానాలకు 20 పార్లమెంట్ స్థానాలు గెలిపిద్దాం రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం భట్టి గారి కోరికమేరకు మధిరకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తాం ఔర్ ఏక్ బార్... కాంగ్రెస్ సర్కార్...

## రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్ తో కూడిన 'భూదార్ '!

**చింతకాని: జులై 10 ప్రజాజ్యోతి:** "భూ భారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్ తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.

### • ముల్లుమాడ్ లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్!

ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్ లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.

### ♦ నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ!

ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.

### ♦ అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...!

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్ లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

### ♦ పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం!

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డా. గణేశ్వర్
- 13 నాడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినో త్సవం ( ఎన్.డి.డి)
- 1 - 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం
- అల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు
- అందుబాటులో నిపుణు లైన పిల్లల వైద్యుల సేవలు
- వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన
- మీడియా ,ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థలు, తలిదండ్రులు సహక రించి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నేషనల్ డీ వార్మింగ్ డే సంధర్భంగా 1–19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంభందించిన ట్రైనింగ్ లను పి.హెచ్.సి.లలో పూర్తి చేశామని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు ,కళాశాలలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నారని, జిల్లాలో 1–19 సంవత్సరాల పిల్లలు 181425 లక్షా ఎనభై ఒక వేయి నాలుగు వందల ఇరవై ఐదు వుండగా 236400 రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల అల్బెండ జోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని , అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడ మాత్రలను పంపించామని, ఉదయం స్కూల్ లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతుల పరిశుభ్రత, అల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు.పిల్లల గోర్లు శుభ్రంగాను, చిన్నవిగా వుండాలని, శుభ్రమైన నీటినే త్రాగాలని,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు,మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదు,మరుగుదొడ్డిని ఉపయోగించాలని,పాదరక్షలు ధరించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కడుపులో నులి పురుగులు వుంటే పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత, అలసట,శారీరక మానసిక అభివృద్ధి సరిగ్గా ఉండకపోవడం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బలహీనత, బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు వుంటాయని, నులిపురుగుల నిర్మూలన అల్బెండ జోల్ మాత్ర వల్లచదువులు, ఆట పాటల్లో చురుగ్గా వుండడం , మెరుగైన రక్తహీనత,మెరుగైన పోషకాహార స్థితి,పాఠశాలలో మెరుగైన హాజరు డ్రాప్ అవుట్ లేకపోవడం మొదలైన అనేక ప్రయోజనాలు వున్నందున ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు,వొకేషనల్ కళాశాలలు,రిహాబిలిటేషన్ సెంటర్లు, రెస్క్యూ హోమ్స్,లేబర్ ,మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్ , చైల్డ్ కేర్ హోమ్స్ ,అనాధ ఆశ్రమాలు ,అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల వుండే పిల్లల కోసం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ,మీ పిల్లలను నులిపురుగుల సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మంతీస్ నుండి రక్షించాలని, 13 తేది నాడు అల్బెండజోల్ మాత్రలు వేసుకోని పిల్లల కోసం 20 వ తేది నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని, జిల్లా అధికారులు ,మీడియా ,ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు,తలిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు.

## రైతు ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన ప్రజలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు



**నేలకొండపల్లి, జులై 10 ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామం నుండి మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద సభకు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నా రెడ్డి,తిగుళ్ల భవాని ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు జై పొంగులేటి, జై జై పొంగులేటి,జై రేవంత్ రెడ్డి జై జై రేవంత్ రెడ్డి అని నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్,సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి నవీన్,కర్ల అశోక్, కుమ్మరి నాగమణి, కొమ్మినేని విజయ్ పాల్గొన్నారు.

## భరణిపాడు గ్రామం నుండి ఆశీర్వాద సభకు కాంగ్రెస్ శ్రేణులు




**వేంసూరు జూలై 10 ప్రజా జ్యోతి** చింతకాని మండలంలో జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు వేంసూరు నుండి 66 బస్సులతో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు ముఖ్యంగా భరణిపాడు గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు గ్రామంలోని అన్ని రకాల ప్రజలు ఆశీర్వాద సభకు బయలుదేరారు మరి ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఈ సభకు ప్రతి ఒక్కరు హాజరయ్యారు గ్రామంలో యువతీ యువకులు మరియు డ్వాక్రా సంఘాల మహిళలు అలాగే కాంగ్రెస్ నాయకులు పెద్దలు తరలి వెళ్లారు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి ఆదేశాల మేరకు ఈ సభకు ప్రత్యేకంగా మహిళలతో పాటు కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు మేరకు గ్రామంలో అన్ని రకాల ప్రజలు కాంగ్రెస్ తరలి వెళ్లారు.

## రైతు ఆశీర్వాద సభకు భారీ ర్యాలీతో ప్రదర్శన

- కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- గ్రామంలో ఆకట్టుకున్న బైక్ ర్యాలీ

**చింతకాని జులై 10 ప్రజాజ్యోతి :**మల్లు భట్టి విక్రమార్క పాటలతో మారుమోగిన గ్రామ పురవీధులు చింతకాని మండల కేంద్రంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి గ్రామ పురవీధులలో బైక్ ర్యాలీతో భారీ ప్రదర్శన చేశారు. రైతును రాజు చేయడమే ప్రజా పాలన లక్ష్యం అని ప్రతి ఒక్క రైతు ప్రజా ఆశీర్వాద సభకు రావాలని పిలుపునిస్తూ భారీ ర్యాలీ ప్రదర్శన చింతకాని పురవీధుల్లో చేశారు. అనంతరం బైక్ ర్యాలీతో రైతు ఆశీర్వాద సభకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు కిలారు బాబురావు,పొనుగోటి బాబు,వేముల ఆకాష్,షేక్ రహింతుల్లా,కోలా నాగేశ్వరావు,మనోహర్ బాబు యూత్ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగరేణి మండలం నుంచి ఆశీర్వాద బహిరంగ సభకు తరలి వెళ్లిన రైతులు ,మహిళలు




**కారేపల్లి, జూలై 10, ప్రజా జ్యోతి:** రైతు ఆశీర్వాద బహిరంగ సభకు సింగరేణి మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామ సమీపంలో రైతు ఆశీర్వాద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరైనారు. ఈ సభకు సింగరేణి మండలం నుంచి భారీ సంఖ్యలో బస్సుల ద్వారా బయలుదేరారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో ఈ బహిరంగ సభ కెళ్ళు వాహనాలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, జిల్లా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో సింగరేణి సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ, నాయకులు పెద్ద పోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య ,ఎండి యాకూబ్, అనీఫ్, షేరు, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



మహిళా సంఘాలు , భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన ప్రజలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు

**నేలకొండపల్లి, జులై 10 ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని మంగాపురం గ్రామం నుండి మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద సభకుగ్రామ సర్పంచ్ ధీరావత అశోకా రాణి ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు జై పొంగులేటి,జై జై పొంగులేటి,జై రేవంత్ రెడ్డి జై జై రేవంత్ రెడ్డి అని నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, మధ్య శాఖ సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, భూక్య గోబ్రియ, ఉప సర్పంచ్ నాగరాజు, తేజ వత్తు కోటేశ్వరావు , తేజ మోహన్ రావు, రమణ, గిల నాయక్,

## రైతు ఆశీర్వాద సభకు తరలిన ప్రజలు

- గ్రామ నాయకులు, కార్యకర్తల ఐక్యత ఇలాగే కొనసాగాలి
- బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి



**బోనకల్, జులై 10(ప్రజా జ్యోతి):** మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో శుక్రవారం జరిగిన రైతు ఆశీర్వాద సభకు బోనకల్ గ్రామ ప్రజలు అత్యధికంగా హాజరయ్యారు. బోనకల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు సుమారు 900 నుండి 1000 వరకు సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి మాట్లాడుతూ... బోనకల్ గ్రామ కార్యకర్తల కృషి, నాయకులు ఐక్యత ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బోనకల్ కాంగ్రెస్ పార్టీ పునరుత్తేజంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఒక్క పిలుపుతో మహిళా సంఘాల యొక్క కృషితో రైతు ఆశీర్వాద సభకు తరలివచ్చిన వారందరికీ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామనీ అన్నారు. ఈ ఆశీర్వాద సభకు బోనకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, మహిళా సంఘాలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.

# సింగరేణి అధికారుల పోరాటానికి బీసీ,ఓబీసీలు సంఘీభావం



**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి)** సింగరేణి సంస్థ అధికారులకు రావాల్సిన పని తీరు ఆధారిత ప్రోత్సాహకం (పీఆర్పీ) బకాయిలతో పాటు ఇతర న్యాయబద్ధమైన హక్కులను తక్షణమే పరిష్కరించాలని బీసీ, ఓబీసీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు శుక్రవారం సత్తుపల్లి బీసీ ఓబీసీ అసోసియేషన్ తరపున సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొంటున్న అధికారులకు పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. సింగరేణి అధికారులకు న్యాయబద్ధంగా చెల్లించాల్సిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) చెల్లింపులో జాప్యం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తున్న అధికారుల సేవలను గుర్తించకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని అన్నారు. 2007లో పీఆర్పీ ఒప్పందం కుదిరినప్పటి నుంచి కోల్ ఇండియాలో ప్రతి ఏడాది పీఆర్పీ చెల్లిస్తున్నప్పటికీ, సింగరేణి అధికారులకు యాజమాన్యం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు అధికారులు, కార్మికులు రెండు నేత్రాల వంటివారని, ఇరువర్గాలు సమన్వయంతో పనిచేస్తేనే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. సింగరేణి అధికారుల న్యాయమైన హక్కులకు భంగం కలిగించే చర్యలు కొనసాగితే వారి పోరాటానికి బీసీ ఓబీసీ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం వెంటనే అధికారుల పీఆర్పీ బకాయిలు, ఇతర న్యాయబద్ధమైన హక్కులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బీసీ ఓబీసీ అసోసియేషన్ నాయకులు తీగల క్రాంతి కుమార్, పోగుల నాగేశ్వరరావు నరేందర్,కాజా మొయినుద్దీన్,బాజీ పాషా, సంపత్,మంగళగిరి శ్రీనివాస్,బాలాజీ,షణ్ముఖ చారి,సురేష్,గోపి,సురేష్, గోపి,యాకూబ్,అఫ్రోజ్,రషీద్,రత్నకుమార్, రాహుల్,మురళీకృష్ణ చారి, రాంబాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# AISF ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**కారేపల్లి, జూలై 10, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో నడిచిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నవి చెట్టి ఆకాష్సాయిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా సింగరేణి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ మరియు లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ ,పవన్, వెంకట నారాయణ, గోపి, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్. పెద్ద వెంకటగిరికి కాళ్ల ఫౌండేషన్ నుంచి కంప్యూటర్ బహుకరణ





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** విద్యార్థుల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కాళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ జడ్.పి.హెచ్.ఎస్. పెద్ద వెంకటగిరి పాఠశాలకు ఒక కంప్యూటర్ను బహుకరించారు.ఈ సందర్భంగా కాళ్ల ఫౌం డేషన్ సభ్యులు శ్రీ కాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో ముం దుండేలా అవసరమైన వనరులను అం దించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్కు ఉపయోగపడే విద్యా కార్యక్రమాలకు కాళ్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడు తూ, కాళ్ల ఫౌండేషన్ అందించిన కం ప్యూటర్ విద్యార్థుల డిజిటల్ అభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ సహాయానికి ఫౌం డేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, 9వ డివిజన్ కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ, గ్రామ పెద్ద లు, కాళ్ల ఫౌండేషన్ సభ్యులు శ్రీ కాళ్ల శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృం దం పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు లో పాఠశాల తరపున కాళ్ల ఫౌండేషన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## జనక్ ప్రసాద్ పట్టుదల భవిష్యత్తుకు భరోసా

- **సత్తుపల్లి బ్లాక్–3ను కూడా సింగరేణి సంస్థకు కేటాయించాలి**
- **ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు**






**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్,మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిరంతర కృషి, పట్టుదల ఫలితంగానే తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్ను సింగరేణి సంస్థకు కేటాయించే ప్రక్రియ వేగం పుంజుకుందని, సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు తెలిపారు.తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బొగ్గు శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి జనక్ ప్రసాద్ పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్ను సింగరేణి సంస్థకే కేటాయించే దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.అదేవిధంగా, సత్తుపల్లి బ్లాక్–3ను కూడా సింగరేణి సంస్థకే కేటాయించాలని బి. కోటేశ్వరరావు కోరారు. ఈ బ్లాక్ను కూడా సింగరేణికి అప్పగిస్తే సత్తుపల్లి ప్రాంత అభివృద్ధితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.బొగ్గు బ్లాక్ల కేటాయింపుతో సింగరేణి సంస్థ విస్తరణకు, బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు, కార్మికుల ఉపాధి భద్రతకు మరియు సంస్థ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్మికుల సంక్షేమం, సింగరేణి అభివృద్ధి, భవిష్యత్ తరాల ఉపాధి భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు జనక్ ప్రసాద్ అని కొనియాడిన బి. కోటేశ్వరరావు, ఆయన చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి పోస్టల్ భీమా పైకం అందుచేత



**కారేపల్లి, జూలై 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన చింతల వజ్రం కారేపల్లి పోస్టాఫీస్ లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంది. ఆమె ఇటీవల మృతి చెందటంతో ఆర్పీఎల్ఐ పాలసీ క్లెయిమ్ మొత్తం రూ. 2,19,000/- నామినీ అయిన మృ తురాలి భర్త చింతల శ్రీనుకు శుక్రవా రం సబ్ పోస్ట్ మాస్టర్ కే. ప్రశాంత్, ఏ జెంట్ ఎండీ. రియాజ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పోస్టల్ శాఖ ద్వారా అనేక సేవలు అందించటం జరుగుతుందన్నారు. అనేక పొదుపు పథకాలు,భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు పోస్టల్ శాఖ ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.